# జిల్లా విద్యాశాఖాధికారి గారి కార్యాలయము, అనంతపురం

## టెండరు నోటీసు

ఆర్.సి.నెం.9472/సి6/2010

**తేది:08-04-2011**

2011-2012 విద్యా సంవత్సరములో ప్రభుత్వ జాతీయ పాఠ్య పుస్తకములను జిల్లా కేంద్రము నుండి 63 మండలాలకు సరఫరా చేయుటకు APGST నెంబరు గల రిజిస్టరు కంపెనీలు SSI యూనిట్ నుండి సీల్డ్ టెండర్లు కోరడమైనది. టెండరు వివరములు ఈ క్రింది విధముగా వున్నది.

1. పాఠ్య పుస్తకములు ట్రాన్స్‌పోర్ట్ విలువ రూ.4 లక్షలు మించరాదు.

2. పాఠ్యపుస్తకములన్నియు రవాణ చేసిన పిదప జిల్లాలోని మండల విద్యాశాఖాధికారులచే ఇంకా ఎలాంటి పుస్తకములు సరఫరా చేయనవసరము లేదని క్లియరెన్స్ సర్టిఫికెట్ పొంది జిల్లా విద్యాశాఖాధికారి గారికి సమర్పించాలి.

3. ఏవైన పుస్తకములు ఆలస్యముగా సరఫరా చేసిన లేక పిర్యాదులు వచ్చినగాని టెండరు దారుకు రావలసిన మొత్తం నుండి 20% పట్టుకొని ఇవ్వబడును.

4. పాఠ్యపుస్తకములు అన్నియు పూర్తిగా సరఫరా చేసి మండల విద్యాశాఖాధికారులచే క్లియరెన్స్ పొందిన తరువాత బిల్లు మొత్తం చెల్లించబడును.

5. టెండరు అప్లికేషన్ రూ.500/-తో పాటు EMD రూ.5000/- (రూపాయలు ఐదువేలు) డి.డి. రూపంలో స్టేటుబ్యాంక్ ఆఫ్ హైదరాబాదు బ్యాంకు ద్వార జిల్లా విద్యాశాఖాధికారి పేరున చెల్లించి కార్యాలయపు పనివేళలో 11-04-2011 వ తేది నుండి 19-04-2011 వ తేది 3.00 గం॥ల వరకు అప్లికేషను పొందినవి పూరించి పై డి.డి. లను జతపరచవలెను.

6. ఆమోదించిన టెండరు దారు రూ.40,000/- (రూ. నలభై వేలు) సెక్యూరిటీ డిపాజిట్‌గా డి.డి. రూపంలో స్టేటుబ్యాంక్ ఆఫ్ హైదరాబాదు బ్యాంకులో జిల్లా విద్యాశాఖాధికారి గారి పేరున అందిన మూడు రోజులలోగా చెల్లించాలి. సదరు డిపాజిట్ పాఠ్య పుస్తకములు సరఫరా ముగిసిన తరువాత వాపసు చేయబడును.

7. పూర్తి చేసిన టెండర్లు 19-04-2011 తేదిన 3.00 గం॥లకు జిల్లా విద్యాశాఖాధికారి గారికి సమర్పించిన ఆదేరోజు 19-04-2011 వ తేదిన 5.00 గం॥లకు జాయింట్ కలెక్టరు గారి కార్యాలయములో టెండరు దారుల సమక్షములో టెండర్లు తెరువబడును. కావున టెండరు దారులు తప్పక హాజరు కావలసినదిగా కోరడమైనది.

8. టెండరు ఏ కారణము చేతనైన తిరస్కరించుటకు లేదా రద్దు చేయుటకు టెండరు కమిటిగారికి పూర్తి అధికారము కలదు.

9. పుస్తకములు సరఫరా చేయునపుడు పుస్తకముల భద్రత కొరకు టెండరు దారులు తగిన భద్రత ఏర్పాటు చేసుకొని పుస్తకముల విలువను కూడా టెండరు దారులు భీమ చేయవలెను. ఏవైన పుస్తకములు చెడిపోయినచో వాటి విలువను వసూలు చేయబడును.

10. జిల్లా పర్చేజ్ కమిటి వారిచే టెండర్లు ఆమోదించిన తరువాత టెండరు దారుడు ఏ కారణము చేతనైన పాఠ్యపుస్తకములు మధ్యలో సరఫరా నిలుపుదల చేసిన వారికి సెక్యూరిటి డిపాజిట్ వాపసు ఇవ్వబడదు.

11. ఈ పై విషయములో ఏవేని వ్యాజ్యములు తలెత్తినచో అనంతపురం జిల్లా మునిసిఫ్ కోర్టులో పరిష్కరించుకోవాలి.

సం/- అనితా రామచంద్రన్
జాయింట్ కలెక్టరు
అనంతపురం.

సం/- వి. ప్రేమానందం
జిల్లా విద్యాశాఖాధికారి,
అనంతపురం.